మావయ్య దగ్గరినుండి ఉత్తరం వచ్చి రెండు రోజులైంది—రమణకి వంట్లో బాగుండలేదనీ, వోసారివచ్చి చూచి వెళ్ళమనీ ఉత్తరం అందగానే రమణ దగ్గరికి వెళ్ళటానికి వీలుపడలేదు. ఏదో వీలు చూచుకొని సాయంత్రం ఐదింటికే వచ్చాను ఆస్పత్రినుండి; ఈ రోజు అయినా మావయ్యవాళ్ళ వూరు వెళ్ళాలని అందులోనూ మరుసటిరోజు ఆదివారం సెలవు గనుక. కాని—నేను ఇంటికి వచ్చేసరికి యింటి దగ్గర కారులేదు. ప్రక్కవూళ్ళో పనుందని అన్నయ్య కారులో వెళ్ళారుట. అనుకున్న పని జరక్కపోయేసరికి నీరసం పుట్టుకొచ్చింది.

రమణకు ఎలావుందో? ఏమిటో? అసలు రమణని చూడాలని నెలరోజులనుంచీ అను కుంటున్నాను. తీరికెక్కడ ఏడ్చింది. రాత్రింబవళ్ళు గానుగెద్దులా ఆస్పత్రిలోనే సరిపోతోంది. ఆ వూ రి కి నేనొక్కణ్నే డాక్టర్ని, అందులోనూ గవర్నమెంటు ఉద్యోగం. ఈరోజు వీలుచూచుకొని పెంద రాళే యింటికివస్తే, సమయానికి కారు లేదు.

క్రితంరాత్రి పీడకల వచ్చింది. రమణ రూపం పదేపదే కలలో కన్పించింది. 'బావా నామీద దయలేదా? నెలరోజులైనా ఒక్క సారి కూడా తమ దర్శనం కలిగించలేదు' అని దీనంగా కనిపించి అడిగింది కలలో.

అందుకే ఈరోజు ఏమైనాసరే రమణని చూచి తీరవలసిందే! అని నిశ్చయించు కున్నాను. నా నిర్ణయానికి ఆదిలోనే హంస పాదు కోపంతో వేడెక్కిపోయాను.

నా పరిస్థితిని పసిగట్టినట్టుంది

అమ్మ— 'ఏమిట్రా అంత తొందర. అన్నం తిని వెళ్ళవచ్చులే. అందులోనూ కారు ప్రయాణ మాయె కన్నుమూసి కన్ను తెరి చేంతలో మీ రమణదగ్గరుంటావు' అమ్మ అంది.

ఇక చేసేదిలేక అన్నంతిని, అన్నయ్య వచ్చింతర్వాత కారు తీసుకుని బయలు దేరాను. నా తొందరకీ, హడావుడికీ వదినా అన్నయ్య ముసిముసిగా నవ్వుకున్నారు.

కారును స్టార్టుచేసిన తర్వాత టైం చూచుకున్నాను. సరిగ్గా పదిగంటలకి యింకా పదినిమిషాలుంది.

అమ్మ గుమ్మంవరకూ వచ్చి అంది 'ఏమిటోరా రామూ! నీమతం నీది. చీకట్లో బయలుదేరి వెళ్తున్నావు. ఇటు నీకూ బాధగానే వుంటుంది. అటు మీ అత్తా వాళ్ళని కష్టపెట్టడ మవుతుంది.'

ఏమైనాసరే రాత్రి ఎంతచీకటి పడినా సరే రమణనిచూచి తీరవలసిందే. అది నా నిర్ణయం.

అన్నయ్య అన్నాడు 'చిన్నా! రోడ్డు సరిగ్గావుండదు జాగ్రత్త.'

ఎలాగో వాళ్ళని వదిలించుకొని కారు ముందుకు నడిపాను.

కారు మావూరి మలుపుతిరిగి కంకిపాడు రోడ్డుమీదికి వచ్చింది. ఎత్తు పల్లాలూ, చిన్న చిన్న గుంటలూ—రోడ్డుమీద ఎక్కు వగా కనబడతాయి.

మావయ్య వాళ్ళవూరు మావూరికి కనీ సం యిరవై మైళ్లయినా వుంటుంది. దారిలో, మధ్య మధ్యలో రోడ్డుకు దూరంగా చేలల్లో చిన్న చిన్న గ్రామాలు కన్పిస్తుం టాయి గుడ్డిదీపాల వెలుతుర్లో.

కారు ఎ. యన్. ఆర్. కాలేజీ దాటింది. కారు నడుపుతున్నానన్న మాటేగాని, నా ఆలోచలన్నీ రమణమీదే. రమణకి ఎలా వుందో!—

రమణి మా మావయ్యగారి అమ్మాయి. రమణని నాకిచ్చి పెళ్లి చేయాలని మావయ్య వాళ్ల పట్టుదల. అంతేకాకుండా మావాళ్లకి కూడా ఈ సంబంధం చాల ఇష్టం. అసలు అంతెందుకూ రమణ అంటే నాకూ అమితమైన యిష్టం. రమణకీ నేనంటే ఎంతప్రేమ! నేను వారానికి కనీసం ఒక ఉత్తరమైనా వ్రాయకపోతే ఎంత బాధపడిపోతుందో!

ఆమె కథ

ఎప్పుడూ 'బావా! బావా!' అంటూ కలవరిస్తూంటుంది. ఈ వేసవి సెలవుల్లో పెళ్లిచేయాలని మావాళ్ల ఆలోచన. నాకూ తొందరగానే వుందనుకొండి.

కారు తారురోడ్డుమీద జోరుగా పోతోంది.

హెడ్‌లైట్లకాంతిలో తారు రోడు పాములా కనబడుతోంది. రోడ్డుమీద అసలు జనసంచారమే లేదు; నాకారూ నేనూ తప్ప. రోడ్డుకి రెండువైపులా పెద్ద పెద్ద చెట్లు దయ్యాల్లా జడలు విరబోసుకొని భయాన్ని కల్గిస్తున్నాయి. దూరంగా పొలాలు...ఆ గట్లమీద చెట్లలో పేరు తెలియని పక్షుల వింత అరుపులు.

అమావాశ్యనాటి చీకటి వికృతంగా వికటాట్టహాసం చేస్తోంది. చెట్లమీది పిట్టల అరుపులు నిశ్శబ్దాన్ని చీల్చుకొని వినబడుతున్నాయి.

రోడ్డుప్రక్కన కాలువలో నిలువ వుండిన నీరు పసిరికపట్టి వాసన కొడు తున్నాయి. నీటిలో కప్పలు బెకబెక అరు స్తున్నాయి.

ఉన్నట్లుండి సమీపంలోని చెట్టుమీద నుండి గుడ్లగూబ పెద్దగా చెవులు చిల్లులు పడేలాగ అరుచుకుంటూ ఎక్కడికో ఎగిరి పోయింది రెక్కలు రెపరెప లాడించు కుంటూ. మరికొంతదూరం పోయేసరికి వో కప్ప కారుక్రిందపడి పెద్దగా శబ్దం చేసింది...

నా కప్పుడు కొంచెం భయం అని పించింది; నిజం చెప్పొద్దూ. నేనెన్నో పోస్టుమార్టమ్ కేసులు చూశాను. చచ్చి వాసన కొడుతున్న శవాల్ని నిర్భయంగా కత్తులతో కోసి పరీక్ష చేశాను. రక్తం ప్రవహిస్తున్నా, బాధతో మూలుగుతున్నా, గుండెని రాయిగా చేసుకొని ఎన్నో ఆప రేషన్సు చేశాను. కానీ—నేనేనాడూ అంతగా భయపడలేదు...అలాంటిది...ఈ రోజు... ఏమిటో భయం, భయంగా వుంది.

కానీ, నా ఆలోచనలన్నీ రమణమీదే వుండటంవల్ల అంతగా భయాన్నిగురించి ఆలోచించలేక పోతున్నాను.

కారు నడుపుతున్నాను—నా ఆలోచనలు అదుపులో పెట్టుకొని.

దూరంగా...ఒక వందగజాల దూరంలో లైటు కాంతిలో ... ఎవరో స్త్రీ రోడ్డుకి అడ్డంగా నిలబడివుంది. ఆమె చేయి 'సిగ్నల్'గా చాపివుంది. బహుశా కారుని ఆపాలని ఆమె ప్రయత్నంకాబోలు.

టైం చూచుకున్నాను. సరిగ్గా పద కొండూ యిరవై. ఏమిటి టైం తెలియ కుండానే గడిచిపోయింది — అనుకున్నాను. బహుశా ఆలోచనలతో కారుని ఎక్కువ స్పీడులో నడిపివుండలేక పోయానేమో !!

కారు ఆమెని సమీపించింది. బ్రేకు వేశాను. ఆమె నా దగ్గరకే వచ్చింది. ఆమెని ఎవరుకో అనుకోకుండా క్రింది నుండి పైకి వోసారి చూశాను.

చిట్కా స్వీట్స్

పూల సజ్జిగ

కొంచెం నెయ్యి బాణలిలో వేసి బాగా కాగిన తరువాత గోధుమనూక కొంచెం కొంచెంగా వేసి మాడిపోకుండా వేయించాలి. దానిమీద పాలు చల్లుతూ బాగా కలియపెట్టి దించుకోవాలి. తీపి కావలసిన వాళ్ళు ఈ పాలలో బాగా చక్కెర వేసుకోవచ్చు.

గుజరాతీ హల్వా

బూడిద గుమ్మడికాయ చెక్కగా తరు క్కొని తెల్లనిబట్టలో వేసి నీరు పిండి ఆ ముద్ద— తగినంత చెక్కరవేసి రుబ్బి బాగా నెయ్యికాచి సారపప్పు, బాదంపప్పు, జీడిపప్పు వేగాక ఈ ముద్దవేసి పచ్చివాసన తగ్గేదాకా కలియపెట్టి దింపుకోవాలి.

అట్లూబాకి

పదిపలాలు జీడిపప్పులు దంపుకోవాలి. కొంతపప్పు చిన్న చిన్న ముక్కలుగా చేసి ఉంచు కోవాలి. వో పలం బాదంపప్పు, సారపప్పు, దోసగింజలు, ద్రాక్షలు, అన్నీ వేరువేరుగా వేయించి, చక్కెరపాకంపట్టి దాల్లో యివన్నీ వేసి కలియబెట్టి వెడల్పాటి పళ్లెంలో నెయ్యి రాసి పోయాలి. చల్లారాక బద్దలుగా కోసుకో వాలి.

దూద్ పేడా

గేదెపాలు ఇగిరేలా బాగా కాచి దింపి దాల్లో ఒక అరాకు గోధుమపిండి వేసి కలియపెట్టి చిన్న బిళ్లలుగా తట్టి పచ్చిబియ్యపు పిండి పంచదార కలిపి యీ బిళ్లలకి అద్దాలి. తీపి ఎక్కువ కావలసిన వాళ్ళు పాలలో పంచ దార వేసి కాయవచ్చు.

—కె. రా

తెల్లచీర...తెల్లని రవికె...తలంటు పోసుకున్న వెంట్రుకలు అందమైన ముఖం మీదపడి, చిరుగాలికి నాట్యం చేస్తున్నాయి ...ఎర్రగా ... పొడుగ్గా...చాలా అందంగా వుంది.

'ఏమిటలా చూస్తున్నారు?' — ఆమె చిరుకోపాన్ని ప్రదర్శించింది. నా తప్పుకు నాకే సిగ్గనిపించింది.

'ఎందుకు కారాపారు?'

'ఏమండి'

'ఏమిటాపని' కొంచెం కఠినంగానే ధ్వనించింది నా కంఠం. కారణం నా ఆలోచనల్లోకి రమణ రావడమే.

'దయవుంచి నన్ను కారులో ఎక్కించుకొండి' ఆమె ప్రాధేయపూర్వకంగా అడుగుతుంటే నాకు జాలివేసి, కాదనలేక డోరు తెరచి ఎక్కమన్నాను

ఆమె కారెక్కింది.

జేబులోంచి సిగరెట్టుపెట్టె తీసి, సిగరెట్టు వెలిగించుకొని, గట్టిగా వో దమ్ములాగి, ఆమెను మళ్ళీ వోసారి చూచి, మళ్ళీ కారుని స్టార్టుచేసాను. కారు కదిలింది. కదిలిన కారుతోపాటు ఆమెను గురించిన ఆలోచలుకూడా బుర్రలో కదిలాయి.

ఎవరీమె? ఎందుకు వంటరిగా ప్రయాణం చేస్తోంది. ఎక్కడికెడుతుంది? ఎందుకు?

ఆమె కథ

'నన్నుగురించి ఆలోచిస్తున్నట్లున్నారు' —నా ఆలోచనలని పసిగట్టింది కాబోలు, నా ముఖంలోకి చూస్తూ అడిగింది.

నేను సమాధానం చెప్పలేదు. ఆమె అంది 'నేను వెంట్రప్రగడ వెళ్ళాలి మీరు ఎక్కడివరకు వెడుతున్నారు?'

నేను వెళ్ళవలసింది వెంట్రప్రగడే. అదే మావయ్య వాళ్ళవూరు. ఆ విషయమే చెప్పాను.

ఆమె ఏమనుకుందో ఏమిటో నాప్రక్కకి కొంచెం జరిగి 'వంటరిగా వెళుతున్నారేమిటి?'—అంది.

నాకు కొంచెం భయంవేసిన మాట వాస్తవమే. బహుశా పిచ్చిదేమో! పిచ్చిదైతే అంత తెలివిగా ఎందుకు మాట్లాడుతుంది. మరి ఈమె ఎవరు?...నన్ను వలలో వేసుకోడానికి ఎవరైనా దొంగలు ఈమెని ముందుగా పంపించారేమో! లేక నక్సలైటా? ... లేక దయ్యమా? ... ఎవరు?...ఎవరు?...ఏమో!! గుండెలు దడ దడ కొట్టుకున్నాయి.

'భయపడకండి నేనేమీ మీకు హాని చేయను. తొందరపనిమీద వెళ్తున్నాను. అందువల్లనే యింత చీకటిలో వంటరిగా బయలుదేరాను'—ఆమె అంది, చిన్నగా నవ్వుతూ ఆమె నన్ను అణువణువునా పసిగడుతోంది.

ఆమెనుగురించి తెలుసుకోవాలనే ఉత్సాహం నాలో క్షణక్షణానికి అధికమౌతుంది. ఎలా అడగాలో అర్థంకాక మౌనంగా వుండిపోయాను.

ఏదో పొలంలోనుండి... కొంచెందూరం నుండి ... నక్కఅరుపు సైరన్ కూతలా వినిపించింది ... ఒక్కసారిగ ఉలిక్కిపడ్డాను...కారుకూడా మలుపు తిరిగింది బాలన్సుతప్పి; భయంతో...కారుని మళ్ళీ యథాస్థానంలోకి తీసుకు వచ్చాను.

బట్టలన్నీ చెమటలో తడిసిపోయాయి. రోమాలు నిక్కబొడుచు కున్నాయి

'మీలో మీరే ఆలోచించుకోడం ఏమీ బావుండలేదు. మీకు తోడుగ నేనున్నాను. నాతోమాట్లాడండి. లేదా మీకు నా కథ చెబుతాను వినండి.' ఆమె అంది.

అమ్మయ్య! నేను ఆమెను గురించి తెలుసుకోవాలనే కుతూహలం యింత తొందరగ సెటిల్ అవుతుందని అనుకోలేదు,

'సరే చెప్పండి' అన్నాను, మరో సిగరెట్ ముట్టించి.

ఆమె తన కథని చెప్పడం మొదలు పెట్టింది—

'నా పేరు అనూరాధ. అందరూ 'రాధ' అనే పిలుస్తారు'— ఆమె తన కథను ఆపి నావైపు చూచి చిన్నగా నవ్వుతూ అంది 'సారీ! నా కథ చెప్పబోయేముందు మీపేరు తెలుసుకోవడం నావిధి.'

'రామారావు' నేను చెప్పాను.

'...మాది గుడివాడ సమీపంలోని వో పల్లెటూరు స్వగ్రామం. కానీ మానాన్నగారి ఉద్యోగరీత్యా మేము గుడివాడలోనే స్థిరపడిపోయాము. నాన్నగారి పేరు శేషయ్య. మంచిపేరూ మర్యాదా వున్న మనిషి మావూర్లో. మా అమ్మ పేరు హైమావతమ్మ. నాకు తోబుట్టువులు ఎవరూ లేరు. అందువల్ల నన్ను అల్లారు ముద్దుగా పెంచి పెద్దచేసి చదివించారు...'

'ఎంతవరకు చదువుకున్నారు'— మాట మధ్యలోనే అడిగాను. నా తొందర్నిచూచి ఆమె నవ్వింది, వెన్నెల పిండారబోసినట్లు. ఆమె నవ్వులో కోటి నెమళ్ళు నాట్యం చేసాయి.

'అంత తొందరెందుకు? అన్ని విషయాలూ నేనే చెబుతానుగా. నేను ఎ. ఎస్. ఆర్. కాలేజిలో బి. ఎ. చదివే



రోజుల్లో నాకు జయచంద్రతో పరిచ
మైంది. అతడు నా క్లాస్‌మేట్. మంచి మార్కులు వచ్చేవి. చక్కటి కథలు రాసే వాడు. ప్రతి కథలోనూ ఉత్తమ ఆదర్శాలూ, ఉత్తమ భావాలూ పుట్టిపడు తుండేవి. సంఘాన్ని, సంఘంలోని కుళ్ళుని వెలెత్తి చూపించేవాడు తన రచనల్లో. అతని కథలు నన్నెంతగానో ఆకర్షించాయి. నా ఆకర్షణ అతని కథలమీదినుండి అతని మీదికే మళ్ళింది, కొంతకాలానికి. అందుకే అతన్ని గురించి తెలుసుకోవాలనిపించింది. ప్రత్యక్షంగానే అడిగాను వోరోజు...

'... అతడు చెప్పిన విషయాలు మొదట్లో నన్ను కొంచెం కలవర పెట్టినై. అతను చాల పేదకుటుంబానికి చెందిన వ్యక్తనీ, తల్లిదండ్రులు చనిపోయారనీ, ఎవరో దూరపు బంధువు చేరదీసి చది విస్తున్నాడనీ నాతో చెప్పాడు. కాని—నేను నా అభిప్రాయాన్ని మాత్రం మార్చుకో లేదు.

'తర్వాత కొన్ని రోజులు సాఫీగానే గడిచాయి. కాని రాను రాను ఎందుకో అతన్ని చూడందే, అతడితో మాట్లాడందే వుండలేకపోయేదాన్ని. అతడుకూడా నాస్థితి లోనే ఉన్నాడు. అందుకే మేమిద్దరం పెళ్ళిచేసుకోవాలని నిశ్చయించుకొన్నాము. నా నిశ్చయాన్ని మా నాన్నగారితో చెప్పాను. నాన్నగారు అగ్గిమీద గుగ్గిలంలా మండి పడ్డారు. అమ్మకూడా మాపెళ్ళికి యిష్ట పడలేదు. కారు — ఆస్తి — బంగళా—పలుకు బడి — బాంకులో ఎకౌంటూ—అన్నీ అడ్డు వచ్చాయి నాన్నగారికి. అమ్మతో ఎన్నో విధాల చెప్పాను; అమ్మ మనస్సు మార్చాలనీ. అమ్మ మారలేదు. నాన్నగారు అసలే పట్టుదలగల మనిషి. నా ఆటల్ని కట్టిం చాలనీ చదువుకు స్వస్తిచెప్పమన్నారు. నాకు పెళ్ళిచెయ్యాలని పెళ్ళి ప్రయత్నాలు కూడా చేయసాగారు. కానీ నా నిర్ణయం మారదు, మార్చుకోలేను.

'అందుకే వోరోజు ఎవరికీ చెప్పకుండా యింట్లోంచి జయచంద్రతో లేచిపోయాను. ఏలూరులో వో చిన్న యిల్లు అద్దెకు తీసుకొని క్రొత్త కాపురం పెట్టాము. అందరూ నన్ను బరితెగించిన ఆడది అన్నారు. అయినా నేను బాధపడలేదు. పెళ్ళైంది. వచ్చేశాను. అనుకూల మైన దాంపత్యం అని అనుకున్నాను. తెగించాము. అంతే! నాకష్టుడు ఎవరేమన్నా

పాత తరహా వైద్యాలెందుకు మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' బాధను ఎంతో త్వరగా తగ్గించేటప్పుడు.



ఆయింట్‌మెంటులు, పూతలు, మామూలు బిళ్ళలూ—ఇవన్నీ పాత తరహావి. అవి పని చెయ్యటానికి ఎంతో కాలం తీసుకుంటాయి. అంతకాలమూ మీరు బాధను అనుభ వించాల్సివస్తుంది. ఏమాత్రం తలనొప్పి గాని, ఇతర నొప్పులు గాని కనిపించగానే మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' తీసుకుంటాను. అంతే! నొప్పి చిటికెలో తగ్గిపోతుంది.

నొప్పిని తగ్గించేటందుకు మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' శాస్త్రీయమైన ఆధునిక నివారణ. 'మైక్రోఫైన్డ్' అంటే ప్రతి 'ఆస్ప్రో' బిళ్ల 150 మిలియన్ల అతి సూక్ష్మమైన అణువు లను కలిగి ఉండటం. ఈ అణువులు అతి త్వరగా కరుగుతాయి, ఇముడుతాయి, అంత త్వరగానూ నొప్పిని తగ్గిస్తాయి. మీకు సత్వర నివారణ కలిగించేటందుకు మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో' మామూలు బిళ్లలకంటె రెట్టింపు త్వరగా పనిచేస్తుంది.

అనవసరంగా బాధను అనుభవించకండి—మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను తీసుకోండి.

మైక్రోఫైన్డ్ 'ఆస్ప్రో'ను—నొప్పి · తలనొప్పి · ఫ్లూ · ఒళ్లు నొప్పులు · జలుబు · కీళ్లనొప్పులు · గొంతునొప్పి · పంటినొప్పులకి వాడండి.

మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్లలు, అవసరమైతే మళ్లీ వేసు కోండి. పిల్లలకు: ఒక బిళ్ల లేక మీ డాక్టరు సలహాననుసరించి వేసి కొనవలెను.

నెమ్మదిగా నివారించును
బిళ్లలోని పెద్ద అణువులు నెమ్మదిగా ఇముడుతాయి. నొప్పి తగ్గటానికి చాలాసేపు పడుతుంది. కనుక అంతసేపూ మీరు బాధ భరించాల్సి వస్తుంది.

శీఘ్రముగా నివారించును
బిళ్లలోని చిన్న అణువులు త్వరగా ఇముడుతాయి. కాళ్ళా మూలమును త్వరగా చేరు కుంటాయి. కనుక త్వరగా నొప్పిని తగ్గిస్తాయి.

నొప్పిని అతిశీఘ్రముగా తొలగించడానికే 'ఆస్ప్రో' మాత్రమే మైక్రోఫైన్డ్ చేయబడినది.

నికోలస్ (N) తయారీ

A.G.49 (S) TL

దీర్ఘ రోగులకు
ఉత్తమ వైద్యము

నపుంసకత్వము, శుక్ల నష్టము, హస్తప్రయోగము, అసంతృప్తి, ఉబ్బసము (దమ్ము), బోధ కాళ్ళు, చెవుడు, కడుపు నొప్పి, కుష్టు, బొల్లి, చర్మవ్యాధులకు పోస్టులు ద్వారా కూడా వైద్యము చేయబడును.

శ్రీశాలాజి వైద్యశాల. డా. పి. కుమారస్వామి దేవర, ట. బి. రోడ్, తెనాలి. ఫోన్: 551.
బ్రాంచి: 9—డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు—17

వాయిదాల పద్ధతిపై ట్రాన్సిస్టరు

ప్రపంచప్రఖ్యాతిగల, శక్తివంతమయిన 3 బ్యాండ్, ఆల్‌వరల్డ్ 'టెలి-నేషనల్ ఇంగ్లీష్ మోడల్ ట్రాన్సిస్టరు గ్యారంటీతోసహా నెలకు రు. 5 ల వంతున చెల్లించి పొందండి. అసలు ధర: రు. 165. ప్రతి పట్టణమునకు, గ్రామమునకు పంపబడగలదు. నేడే వ్రాయండి:

LITZ AGENCIES (WAPM)
P. B. 1267, DELHI—6.



ఆరోగ్య, అనారోగ్య పరిస్థితులలో మహిళలు ఆధారపడునది
లోధ్ర
ఆరోగ్య సౌభాగ్యములకు 70 సంవత్సరములు పైగా ప్రసిద్ధికొందినది.
కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14
ఏజెంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు (ఏజన్సీస్) విజయవాడ-సికింద్రాబాదు-మదురై-బెంగుళూరు

ఆమె కథ

బాధ కలగలేదు...' ఆమె కంఠం వొణికింది. కళ్ళుతుడుచుకుంది బాధగా.

నేను మరో సిగరెట్ వెలిగించాను. నేను మాట్లాడేలోపలే ఆమె మళ్ళీ తన కథని ప్రారంభించింది.

'పది నెలలు ప్రశాంతంగానే గడిచిపోయాయి. సినిమాలు — పార్కులూ షికార్లూ — ఒక్కటేమిటి ? అన్నీ ఆ పది నెలల్లోనే అనుభవించాము. నేను వస్తూ కొంత డబ్బు తీసుకొనివచ్చాను. ఆ డబ్బు ఆట్టేకాలం రాలేదు. తర్వాతకూడా అతడు నాకోసం చాల డబ్బు ఖర్చుచేయడం మొదలుపెట్టాడు. నాకు చాల ఆశ్చర్యం వేసింది. అతను చాల పేదవాడినని చెప్పుకొన్నాడు. మరి యింత డబ్బు ఎక్కడనుండి తీసుకొని వస్తున్నాడో అర్థంకాలేదు.

'ఓ రోజు అతడు అంబాసిడర్ కారులో ఇంటికి వచ్చాడు. నేను ఆశ్చర్యపోయాను. కారుల్లో తిరగడానికి అతని దగ్గర అంత డబ్బెలా వచ్చిందో అర్థంకాలేదు. అతనితో పాటు ఎవరో ఒక పెద్దమనిషికూడా వచ్చాడు. నేను వారికి తగిన విధంగానే మర్యాద చేశాను. తర్వాత ఆ వచ్చిన బ్రమీసాల ఆసామితో వెళ్ళిపోయాడు. అంతే !

'ఎక్కడికి వెళ్ళిపోయాడో, ఎందుకు వెళ్ళిపోయాడో నాకు అప్పుడు అర్థంకాలేదు. నెల రోజులు గడిచిపోయాయి. రెండు నెలలైంది. ఇంకా వస్తాడు యింకా వస్తాడు అని ఎదురు చూశాను. నా ఆశ నిరాశగానే మిగిలిపోయింది. ఓ రోజు జయచంద్ర మిత్రుడొకడు కనిపించి చెప్పిన మాటలు విని నా చెవుల్ని నేనే నమ్మలేకపోయాను.

'జయచంద్రతో ఆరోజు వచ్చిన ఆసామి అతడి తండ్రట. ఆ కారు వాళ్ళదేనట. వాళ్ళది రాజమండ్రట. వాళ్ళ నాన్న అతని యింటికి తీసుకొనిపోయి, ఏదో మంచి మాటలుచెప్పి అతన్ని మరో సంబంధానికి ఒప్పించి పెళ్ళి జరిపించాడుట...... ఈ విషయం విన్న తర్వాత ఎంతగానో కుమిలిపోయాను. నా తప్పుకు నేనే బాధను అనుభవించాలి. అందుకే నేను మళ్ళీ జయచంద్ర దగ్గిరికి వెళ్ళలేదు. వెళ్ళి అతన్ని బాధించాలని అనుకోలేదు. జరిగినదానికి లోలో నేనే కుమిలిపోయాను.

'అమ్మ నాన్న గుర్తుకు వచ్చారు ఆక్షణంలో. భోరున ఏడ్చాను. నేను సంఘానికి పనికిరాను. తల్లిదండ్రుల దగ్గరికి వెళ్ళాలనే ఆలోచనరాలేదు. ఎన్నోసార్లు చావాలని ప్రయత్నించికూడా చావలేకపోయాను. అందుకే యింకా జీవచ్ఛవంలా బ్రతికివున్నాను...ఇదీ నాకథ...' ఆమె తన కథని ఆపి, చీరకొంగుతో ముఖాన్ని, కళ్ళనీ తుడుచుకుంది.

ఆమె కథని విన్నతర్వాత నాకు నిజంగా జాలివేసింది; ఆమెని చూస్తే. ఆమెకు వయస్సులేదు. కాని వయస్సుకు మించిన కష్టాలు ఆమెని కృంగదీస్తున్నాయి...అని అనుకున్నాను.

నమ్మి మోసపోయింది పాపం!

నేను మరోసిగరెట్టు వెలిగించాను.

'ఐతే మీ రిప్పుడు వెంట్రప్రగడ ఎందుకు వెళుతున్నారు?' అడిగాను.

ఆమె గట్టిగా వూపిరి పీల్చుకుంది.

'వెంట్రప్రగడలో నా స్నేహితురాలు ఒకామెవుంది. ఆమెపెండ్లి ఈరాత్రికి జరుగుతుంది. అందుకని వెళుతున్నాను'— ఆమె అంది.

నాకు కొంచెం ఆశ్చర్యంవేసింది. ఇంత రాత్రివేళ ఎందుకు బయలుదేరినట్లు సాయంత్రం బయలుదేరి వెళ్ళవచ్చును గదా!

'ఇంత రాత్రివేళ ఎందుకు బయలుదేరారు?'

'పగలు బయలుదేరాలని అనిపించలేదు. ఎందుకంటే నా పాపిష్టి మొఖాన్ని అందరికీ చూపించడం నాకిష్టంలేదు. అందులోనూ ఈరోడ్డు నాకు సుపరిచితమే'—అందామె.

ఇంతలో కారు తారురోడ్డు మలుపు తిరిగింది. మట్టిరోడ్డుమీద అడుగు పెట్టింది. దూరంగా రెండుమైళ్ళ దూరంలో వెంట్రప్రగడ కనబడుతోంది పంచాయితీవాళ్ళ గుడ్డిదీపాల వెలుతుర్లో.

కారు చక్రాలక్రింది మట్టిగడ్డలుపడి దూరంగా ఎగిరి పడుతున్నాయి. నాఆలోచనలు కూడా ఎగిరెగిరి పడుతున్నాయి.

రాధ చాల అమాయకురాలిలా కనబడుతోంది. జయచంద్ర ఆమె జీవితాన్ని అన్యాయంగా బలిచేశాడు. ఎలా బ్రతుకుతుందో ఏమో! అయినా జయచంద్ర

లాంటి మహానీయులు జాలాపలాల ప్రాఫ్సారీ లోకంలో. ఉత్తమ ఆదర్శాలంటూ బ్రహ్మాండగా ఉపన్యాసాలూ, కథలూ అంది స్తారు. కాని చేతల్లో చూపించరు. ఏది ఏమైనా జయచంద్ర మోసం చేశాడు. రాధ మోసపోయింది.

'కారు ఆపండి'—ఆమె అంది. నా ఆలో చనలనుండి తేరుకొని ఆమెవైపు తిరిగాను.

'ఇక్కడ దిగిపోతాను.'—మళ్ళీ ఆమె అంది.

వెంట్రప్రగడ యింకా వంద గజాల దూరంలో కనబడుతుంది. చీకటిలో తెల్లని యిళ్ళు మసగ్గా కనబడుతున్నాయి. పంచాయతీ వాళ్ళ దీపాలు గుడ్డిగా కిరస నాయిలు దీపాల్లా వెలుగుతున్నాయి.

'ఊళ్లో మీ స్నేహితురాలింటి దగ్గర దించుతాను'— కారు ఆపకుండానే అన్నాను.

'వద్దు. వద్దు. నేను మీతో వూళ్లోకి రావడం మీకూ నాకూ అంత శ్రేయస్కరం కాదు'—అందామె.

నాకూ నిజంగానే అనిపించాయి ఆమె మాటలు.

కారాపాను.

ఆమె దిగింది.

'చాల థాంక్సు. మీ సహాయాన్ని నేనెన్నడూ మర్చిపోలేను.'—ఆమె చిరునవ్వు నవ్వుతూ అంది. చీకట్లో ఆమె నవ్వు వెన్నెల రేకులా రెపరెపలాడింది.

'వస్తానండి'—కారును స్టార్టు చేసాను.

అంతే!!

వెనుకనుండి పెద్దగా నవ్వులు వినిపిం చాయి.

ఒక్కసారిగ వళ్ళు గగుర్పొడిచింది.

వెనక్కి తిరిగి చూడకుండా కారుని ముందుకు పోనిచ్చాను, ఎంతో వేగంతో కారు దూసుకుపోయింది.

మరునాటిరోజు రమణతో ఆ రోజు రాత్రి జరిగిన విషయాన్ని గురించి చెప్పాను. రమణ ఆశ్చర్యపోయింది.

'రాధ నెల్రక్రితం విషంత్రాగి చచ్చి పోయింది.' అంది

'రాధ నీకు తెల్సా?' అడిగాన్నేను.

'రాధ నాక్లాస్‌మేట్' కొంచెంసేపాగి 'ఏం బావా! భయపడ్డావా!' అంది నా ముఖంమీద పట్టిన చెమటని చీర కొంగుతో తుడుస్తూ. ●

వైరాగ్యమేవాభయం

బులుసు వెంకటరమణయ్య. ధర్మపథం

ఆహార నిద్రాభయాదులు ప్రతి ప్రాణికీ సహజమైనవి. అన్ని ప్రాణులూ తమ్ము ఇతరాల వల్ల కలిగే అపాయాలను తప్పించు కోడానికి ప్రయత్నిస్తూ ఉంటాయి. అలాం టప్పుడు తమకు ఏ ఆపద కలుగుతుందో అనే భయం ఉంటుంది. మానవ జీవితంలో ప్రతిఘట్టంలోనూ ఈ భయమనేది ప్రత్యక్షమవుతూ అతని సుఖానికి అడ్డు తగులుతూ ఉంటుంది.

రుచికరమైన పదార్థాలు తిని సంతో షిద్దామంటే—అలాంటివి ఒక మోతాదు ఎక్కువతినడం సహజం కాబట్టి రోగం వస్తుందేమో అని భయం కలుగుతుంది. గొప్పవంశంలో పుట్టినందుకు నలుగురి లోనూ గౌరవం వుంటుందని అనుకొంటే ఆ కుటుంబ సంప్రదాయాలను అసలు జరుపగలమో, లేమో అని భయం! ధనం వుందని సంతోషిస్తే—ఆ సంగతి తెలుసు కుని ప్రభువు ఏదో మిషపెట్టి దాన్ని అపహరిస్తాడనే భయం పీక్కుతింటుంది. తాను ఆత్మాభిమానం కలవాడనని అను కుంటే—దైన్యం ఏర్పడి స్వాభిమానం దెబ్బ తింటుందేమో అని భయం ఏర్పడుతుంది. బలంవుంటే — శత్రువులు ఏర్పడుతారేమో అని భయం! అందమైనరూపం ఉన్నదను కుంటే—ముసలితనంవచ్చి అందం పోతుం దనే భయం బాధిస్తుంది. శాస్త్ర పాండి త్యం సంపాదిస్తే—తనతో వాదించడానికి ఎవరైనా విద్వాంసులు వస్తారేమో అనే భయం! మంచి గుణాలుంటే—దుర్మార్గుల ప్రచారంమూలంగా చెడ్డపేరు వస్తుందేమో అని భయం! శరీరం దృఢంగా ఉన్నదని తృప్తిపడితే మృత్యువు ఎప్పుడువచ్చి మీద పడుతుందో అని భయం!

ఈ విధంగా మనుష్యునికి సమస్త విష యాల్లోనూ భయం ఉండనే ఉటుంది. దేనిమీదా అపేక్షఅనేది లేక వైరాగ్యంగా వుంటే భయం అనేమాట దగ్గరకు రాదు. అందువల్ల వైరాగ్యమే అభయంగా ఉంటు న్నది. ఈ విషయాన్నే భర్తృహరి యిలా చెప్పాడు—

'భోగే రోగభయం కులేచ్యుతిభయం
    విత్తేనృపాలాద్భయం
మానే దైన్యభయం బలే రిపుభయం
    రూపే కృతాంతాద్భయమ్,
శాస్త్రే వాదభయం గుణేఖలభయం
    కాయే కృతాంతాద్భయం
సర్వంవస్తు భయాన్వితం భువినృణాం
    వైరాగ్యమే వాభయమ్'